అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :93 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 23 - నవంబర్- 2025

# భూముల డబుల్ రిజిస్ట్రేషన్ లకు చెక్ పెట్టేలా సీఎం రేవంత్ ఫోకస్...

## బ్లాక్ చెయిన్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానున్న ప్రభుత్వం

- లింక్ డాక్యుమెంట్స్ కూడా పక్కాగా, అక్రమాలకు చెక్
- ఒకే పత్రంలో మొత్తం ఆస్తి వివరాలు
- రియల్ ఎస్టేట్ మోసాలకు చెక్ పెట్టేలా నిర్ణయం
- డబుల్ రిజిస్ట్రేషన్ లను తిరస్కరించే సాఫ్ట్ వేర్
- భూముల డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్ పెట్టేలా ప్రభుత్వ కీలక అడుగు



తెలంగాణ రాష్ట్రంలో చాలాచోట్ల ఖాళీ స్థలాలు, ఇళ్ళు డబుల్ రిజిస్ట్రేషన్ సమస్య చాలా కాలంగా ఇబ్బంది పెడుతోంది. ఇక ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ స్థలాలు, ఇల్లు డబుల్ రిజిస్ట్రేషన్ కాకుండా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకతను పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం

2లో

## రాష్ట్ర ప్రభుత్వం అవకాశాలను సక్రమంగా వినియోగించు కోలేకపోతుంది



- రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగింది
- జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్
- ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నది

: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక... జీహెచ్ఎంసీ కార్పొరేటర్లపై కేటీఆర్ ప్రశంసలు



2

ఉప ఎన్నిక సమయంలో కార్పొరేటర్లు అద్భుతంగా పోరాడారని కితాబు

పార్టీ వెంట ఉన్న ప్రతి కార్పొరేటర్‌కు భవిష్యత్తులో పదవులు వస్తాయని భరోసా

కౌన్సిల్ సమావేశంలో భూముల అమ్మకంపై నిలదీయాలని సూచన

# ఏలూరు జిల్లాలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్

ఏలూరు జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

పలు అభివృద్ధి కార్యక్రమాలకు లాంఛనంగా ప్రారంభం

గ్రామస్థులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్న పవన్

సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



2

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో పాలనాపరమైన కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా, సోమవారం ఆయన ఏలూరు జిల్లాలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసు కుంటూ, వాటి పరిష్కారానికి

## వాళ్లు అంగీకరిస్తే ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటాను



2

అధిష్ఠానం నిర్ణయిస్తే తాను ముఖ్యమంత్రిగా కొనసాగుతానని వెల్లడి

ముఖ్యమంత్రి మార్పుపై తుది నిర్ణయం కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య

అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి తాము కట్టుబడి ఉండాలని స్పష్టీకరణ



## భారత్ అమ్ములపొదిలో 'నిశ్శబ్ద వేటగాడు'

- భారత నౌకాదళంలోకి చేరిన కొత్త తరం యుద్ధ నౌక ఐఎన్ఎస్ మాహె
- జలాంతర్గాములను వేటాడటమే దీని ప్రధాన లక్ష్యం
- 80 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మాణం
- లోతు తక్కువ నీటిలోనూ పనిచేయగల ప్రత్యేక సామర్థ్యం
- ఈ తరహాలో రానున్న 8 నౌకల్లో ఇది మొదటిది

భారత నౌకాదళం తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన ఆయుధాన్ని చేర్చుకుంది.

2లో

# మావోయిస్టుల బహిరంగ లేఖ.. ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి

ఆయుధాలు వదిలేయడానికి ఫిబ్రవరి వరకు సమయం కోరిన మావోయిస్టులు

భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్స్ ఆపేయాలని డిమాండ్

ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఉద్దేశించి లేఖ



మావోయిస్టులపై సీరియస్ గా దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చిలోగా మావోయిస్టులను ఏరివేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది.

2లో



## భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం.. శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని

భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం

కొత్త సీజేఐకి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధాని నరేంద్ర మోదీ

2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్

## ఆస్ట్రేలియా బాటలో మరో దేశం.. పిల్లలకు సోషల్ మీడియాపై కీలక నిర్ణయం!



2

పిల్లల సోషల్ మీడియా వినియోగంపై ఉక్కుపాదం దిశగా మలేషియా

16 ఏళ్ల లోపు వారికి నిషేధం విధించాలని ప్లాన్

ఈ విషయంలో ఆస్ట్రేలియాను ఆదర్శంగా తీసుకుంటున్న ప్రభుత్వం

## ఇండియాపై ఆఫ్ఘనిస్థాన్ మరోసారి ప్రేమ.. భారత కంపెనీలకు బంపర్ ఆఫర్



2

పెట్టుబడుల కోసం ఉచితంగా భూములు కేటాయిస్తామని ప్రకటన

దేశ ఆర్థిక వృద్ధికి సహకరించాలని ఇండియాకు విజ్ఞప్తి

తాలిబన్ల పాలనలోనూ భారతీయులకు ప్రత్యేక గౌరవం



వివరాలు 2లో..

## పులివెందులకు జగన్..! మూడు రోజుల టూర్- షెడ్యూల్ ఇదే..!

వరుస టూర్లతో బిజీగా ఉంటున్న జగన్..

పులివెందులలో పలు కార్యక్రమాలు ప్లాన్

పులివెందుల వాసవి ఫంక్షన్ హాల్‌లో జరిగే వివాహానికి జగన్ హాజరవుతారు

క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు,

ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రేపు మరోసారి తన సొంత నియోజకవర్గం పులివెందులకు వెళ్తున్నారు. ఇప్పటికే వరుస టూర్లతో బిజీగా ఉంటున్న జగన్.. పులివెందులలో

# కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల నెరవేరబోతుంది

త్వరలోనే కొడంగల్ ప్రజలు రైలు కూతను వినబోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల త్వరలో నెరవేరబోతుందన్నారు.

మరో తొమ్మిది నెలల్లో రైల్వే లైన్ ఏర్పాటు పనులు ప్రారంభంకానున్నాయన్నారు.



కొడంగల్, నవంబర్ 24: ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే.. రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కొడంగల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆడబిడ్డల ఆత్మగౌరవంతో బతికేలా ఉండాలని తమ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. ప్రతి పేద తల్లి కళ్లల్లో ఆనందం చూడాలని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. అదానీ, అంబానీలతో పోటీ పడేలా సోలార్ ప్లాంట్స్ నిర్వహణను మహిళలకు అప్పగించామని వివరించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామని వివరించారు. హైటెక్ సిటీ శిల్పారామంలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు స్టాల్స్ సైతం ఏర్పాటు చేశామని వివరించారు. ఆడబిడ్డలు తయారు చేసిన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు. మీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంచి చదువు అందించడం ఒక్కటే మార్గమని సూచించారు. మీ పిల్లలు గొప్పగా చదువుకుంటేనే మీ జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అందుకే అక్షయ పాత్ర ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని

2లో

## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు : పవన్ కల్యాణ్



- తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ ట్వీట్
- గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శ
- వైసీపీ హయాంలో టీటీడీ బోర్డు భక్తుల మనోభావాలను గాయపరిచిందని మండిపాటు

తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరు గుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి టీటీడీ బోర్డుపై

## కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల నెరవేరబోతుంది

312 ప్రభుత్వ పాఠశాలల్లో 28 వేల మంది విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని చెప్పారు. ఏ విద్యార్థి ఆకలితో ఇబ్బంది పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందించే కార్యక్రమం తీసుకువస్తున్నామన్నారు. బిడ్డల గురించి కన్నతల్లి ఆలోచించినట్లుగా%ౌ% తమ ప్రభుత్వం ఆలోచించి వారి ఆకలి తీరుస్తోందని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి మెడికల్, వెటర్నరీ, అగ్రి, పారామెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాలలు , ఏటీసీలను, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలు, సైనిక్ స్కూల్ తీసుకొచ్చామని వివరించారు. విద్య ఒక్కటే తరగని ఆస్తి అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి గొప్ప చదువుల కోసం కొడంగల్‌కు వెళ్లాలనేలా ఈ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. 16 నెలల్లో అంతర్జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్‌ను మార్చాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారని చెప్పారు. మూడేళ్లల్లో ప్రాజెక్టు పూర్తి చేసి కొడంగల్ భూములను కృష్ణా జలాలతో తడుపుతామని విశ్వాసం వ్యక్తం చేశారు . లగచర్ల పారిశ్రామిక వాడను అంతర్జాతీయ పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దుతామని స్పష్టం చేశారు. త్వరలోనే కొడంగల్ ప్రజలు రైలు కూతను కూడా వినబోతున్నారన్నారు. కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల నెరవేరబోతుందన్నారు. మరో తొమ్మిది నెలల్లో రైల్వే లైన్ ఏర్పాటు పనులు ప్రారంభంకానున్నాయని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమలు సైతం ఏర్పాటు కాబోతున్నాయని వివరించారు. అభివృద్ధిలో కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్‌గా మారుస్తామని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోండంటూ ప్రజలకు సూచించారు. ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న సారె ఇందిరమ్మ చీరలని.. ఇవి ప్రతి ఆడబిడ్డకు చీర చేరేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. రాజకీయాలకు అతీతంగా కొడంగల్‌ను అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధికి అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆడబిడ్డలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## ఆస్ట్రేలియా బాటలో మరో దేశం..
## పిల్లలకు సోషల్ మీడియాపై కీలక నిర్ణయం!

స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా వాడకం పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్న ఆందోళనల నేపథ్యంలో, ఈ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్న దేశాల జాబితా పెరుగుతోంది. ఇప్పటికే ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధించగా, ఇప్పుడు అదే బాటలో పయనించేందుకు మలేషియా సిద్ధమవుతోంది. సామాజిక మాధ్యమాల వినియోగంపై పరిమితులు విధించే అంశాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తోందని మలేషియా కమ్యూనికేషన్ల మంత్రి ఫాహ్మి ఫడ్జిల్ తెలిపారు. వచ్చే ఏడాది నాటికి 16 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా ఖాతాలు తెరవకుండా నిషేధించే ప్రణాళికను అమలు చేయాలని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆస్ట్రేలియా సహా ఇతర దేశాలు తీసుకుంటున్న చర్యలను అధ్యయనం చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తును కాపాడటంలో ప్రభుత్వం, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని ఫాహ్మి ఫడ్జిల్ అన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో మలేషియా ఇప్పటికే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై పర్యవేక్షణను కఠినతరం చేసింది. సెప్టెంబర్‌లో వెలువడిన ఇప్సోస్ మలేషియా సర్వేలో 72 శాతం మంది ప్రజలు పిల్లల సోషల్ మీడియా వాడకాన్ని పరిమితం చేయడాన్ని సమర్థించడం గమనార్హం. మరోవైపు, ఆస్ట్రేలియాలో డిసెంబర్ 10 నుంచి కొత్త చట్టం అమల్లోకి రానుంది. దీని ప్రకారం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి సంస్థలు 16 ఏళ్ల లోపు వయసున్న వారి ఖాతాలను తొలగించాలి. లేనిపక్షంలో భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇదే తరహాలో న్యూజిలాండ్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, స్పెయిన్, ఇటలీ వంటి పలు యూరోపియన్ దేశాలు కూడా పిల్లలను ఆన్‌లైన్ హానికర కంటెంట్ నుంచి రక్షించేందుకు వయోపరిమితి నిబంధనలను కఠినతరం చేస్తున్నాయి.

## ఇండియాపై ఆఫ్ఘనిస్థాన్ మరోసారి ప్రేమ..
## భారత కంపెనీలకు బంపర్ ఆఫర్

భారత్‌తో తమకున్న దశాబ్దాల మైత్రీబంధాన్ని పురస్కరించుకుని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. తమ దేశంలో పెట్టుబడులు పెట్టే భారతీయ కంపెనీలకు ఉచితంగా భూములు కేటాయిస్తామని ప్రకటించింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు భారత పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఈ మేరకు భారత కంపెనీలను ఆహ్వానించింది. ఉచితంగా భూములు ఇవ్వడంతో పాటు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని రకాల మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చింది. భారత కంపెనీలు తమ దేశంలో పరిశ్రమలు స్థాపించి, ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆఫ్ఘనిస్థాన్ విజ్ఞప్తి చేస్తోంది. భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య సంబంధాలు చారిత్రకమైనవి. ఆఫ్ఘన్ పునర్నిర్మాణంలో భారత్ కీలక పాత్ర పోషించింది. ఆ దేశ పార్లమెంట్ భవనం, కీలకమైన రహదారులు, ఇతర ప్రాజెక్టుల నిర్మాణం కోసం భారత్ సుమారు 3 బిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక సాయం అందించింది. ఈ నేపథ్యంలోనే, ప్రస్తుతం తాలిబన్ల పాలన ఉన్నప్పటికీ, అక్కడ భారతీయులకు విశేష గౌరవం లభిస్తోంది. కొన్ని హోటళ్లలో భారతీయులకు ఉచితంగా భోజనం అందిస్తున్నారనే వార్తలు కూడా వచ్చాయి. ఈ బలమైన బంధం నేపథ్యంలోనే, తమ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు భారత్ వైపు ఆఫ్ఘనిస్థాన్ ఆశగా చూస్తోంది.

### కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని
## విచ్ఛిన్నం చేశారు: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు. "తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం. ప్రగాఢ విశ్వాసంతో మనమంతా అక్కడికి వెళతాం. కానీ గత ప్రభుత్వ హయాంలోని టీటీడీ బోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారు. మన భక్తిని వారు ఒక అవకాశంగా చూశారు" అని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వడం ద్వారా ప్రతి భక్తుడు మోసపోయాడని ఆయన అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 10.97 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, అంటే ప్రతిరోజూ సగటున 60 వేల మంది తిరుమల వచ్చారని పవన్ గుర్తుచేశారు. సామాన్యుల నుంచి రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ దర్శించుకునే పవిత్ర క్షేత్రంలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన పవిత్రమైన నమ్మకాన్ని వారు పూర్తిగా విచ్ఛిన్నం చేశారని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## పులివెందులకు జగన్..!
## మూడు రోజుల టూర్- షెడ్యూల్ ఇదే..!

మొదటి పేజి తరువాయి

పలు కార్యక్రమాలు ప్లాన్ చేసుకున్నారు. వీటికి హాజరయ్యేందుకు బయలుదేరి వెళ్తున్నారు. జగన్ మూడు రోజుల టూర్ కు సంబంధించిన షెడ్యూల్ ను వైసీపీ అధికారికంగా విడుదల చేసింది. (మంగళవారం) సాయంత్రం 4 గంటలకు వైఎస్ జగన్ పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. అనంతరం రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. ఎల్లుండి (బుధవారం) ఉదయం 9గంటలకు పులివెందుల వాసవి ఫంక్షన్ హాల్‌లో జరిగే వివాహానికి జగన్ హాజరవుతారు. అక్కడి నుంచి బ్రహ్మణపల్లి చేరుకుని అరటి తోటలను పరిశీలించి అక్కడే అరటి రైతులతో మాట్లాడతారు. అక్కడినుంచి జగన్ పులివెందుల చేరుకుని లింగాల మాజీ సర్పంచ్ మహేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం వేల్పులలో లింగాల రామలింగారెడ్డి నివాసానికి వెళతారు. తర్వాత అక్కడినుంచి పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. 27వ తేదీన ఉదయం 8 గంటలకు పులివెందుల నుంచి బయలుదేరి వెళ్లిపోతారని వైసీపీ వర్గాలు తెలిపాయి. గతేడాది ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత సొంత నియోజకవర్గం పులివెందులపై జగన్ పూర్తిగా ఫోకస్ పెడుతున్నారు. మరోవైపు సీఎం చంద్రబాబుతో పాటు టీడీపీ నేతలు ఈసారి పులివెందులలోనూ గెలిచి తీరుతామని ప్రకటనలు చేస్తున్నారు. ఈ మధ్యే పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ గెలుపును వారు ఉదాహరణగా చూపుతున్నారు. దీంతో జగన్ తరచుగా పులివెందులలో పర్యటనలు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఈసారి టూర్ లోనూ జగన్ ప్రజాదర్బార్ ఏర్పాటు చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక...
## జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లపై కేటీఆర్ ప్రశంసలు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో కార్పొరేటర్లు పోరాడిన తీరును బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ భవన్‌లో జీహెచ్‌ఎంసీ పరిధిలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కార్పొరేటర్లతో ఆయన సమావేశమయ్యారు. బల్దియా సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పార్టీ వెంట ఉన్న ప్రతి కార్పొరేటర్‌కు భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని అన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల పాటు ఎలాంటి అవినీతికి తావులేకుండా పనిచేశారని, కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతంగా సేవలందించారని ప్రశంసించారు. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కార్పొరేటర్లు అద్భుతంగా పోరాడారని అభినందించారు. పరిశ్రమలకు కేటాయించిన వాటితో పాటు హైదరాబాద్‌లో భూముల అమ్మకంపై జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశంలో నిలదీయాలని కార్పొరేటర్లకు దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం వైఫల్యంపై నిలదీయాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ అందరినీ గెలిపించు కుంటుందని వారికి కేటీఆర్ భరోసా ఇచ్చారు.

# అన్ని ఒకే చోట..ప్రతి కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్..

మొదటి పేజి తరువాయి




'స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్'ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 'ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం' (ఎఫ్‌బీఎంఎస్) అమలు ద్వారా కుటుంబ సాధికారిత సాధించాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నాడు సచివాలయంలో ఎఫ్‌బీఎంఎస్‌పై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చవచ్చని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంకేతిక వెన్నెముకగా రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) ఆధ్వర్యంలోని డేటా లేక్‌ను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇతర శాఖలు కూడా వాడుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ కార్డులో దాదాపు 25 రకాల వివరాలతో పాటు 'పీ4' లాంటి అంశాలను కూడా పొందుపరచాలని సూచించారు. కుటుంబంలోని సభ్యుల వ్యాక్సినేషన్ వివరాలు, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ పత్రం, పౌష్టికాహార స్థితి, రేషన్ కార్డు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, వృద్ధులు, వితంతువులకు అందే పెన్షన్ల వరకు అన్ని వివరాలను ఈ కార్డు ద్వారా ట్రాక్ చేసేలా వ్యవస్థను రూపొందించాలని అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాలకు మాత్రమే ఈ వ్యవస్థను పరిమితం చేయవద్దని, పౌరులకు సంబంధించిన స్టాటిక్, డైనమిక్ డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, వారి జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లను ఈ వ్యవస్థ ద్వారా అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు నిరంతరం అప్‌డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా పటిష్టమైన వ్యవస్థను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి, జూన్ నాటికి కార్డుల పంపిణీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్థిక, వైద్యారోగ్య, గ్రామవార్డు సచివాలయ, పురపాలక, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో లక్ష్మీనరసింహస్వామి
## ఆలయాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

చర్యలు చేపట్టారు. ఈ పర్యటనలో భాగం గా ఆయన కొయ్యలగూడెం, ద్వారకా తిరు మల మండలాల్లో విస్తృతంగా పర్య టించారు. ముందుగా రాజ మహేంద్ర వరంలోని మధురపూడి విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్న పవన్ కల్యాణ్‌కు, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో నేరుగా సమావేశమై వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని, వెంటనే నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు పవన్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి, అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, పవన్ కల్యాణ్ ద్వారకా తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలోని ప్రసిద్ధ సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు, ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణకుంభంతో, ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆలయ అభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ పర్యటనలో భాగంగా, గ్రామం నుంచి సుందరగిరి వరకు నిర్మించనున్న రహదారి పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం, ఐఎస్ జగన్నాథపురంలో ఇటీవలే నిర్మించిన 'మ్యాజిక్ డ్రెయిన్ల' వ్యవస్థను పరిశీలించి, దాని పనితీరుపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్‌తో పాటు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వాళ్లు అంగీకరిస్తే ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటాను

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్న వేళ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే ఐదేళ్లు తాను ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ముఖ్యమంత్రి మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వం తీసు కుంటు ందని అన్నారు. అధిష్ఠానం తీసుకునే నిర్ణయాన్ని తాను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తప్పని సరిగా ఆమోదించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితం ఐదేళ్లు తానే ముఖ్య మంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య ప్రకటించినప్పటికీ, తాజాగా అధిష్ఠానం నిర్ణయం శిరోధార్యమని చెప్ప డం చర్చ నీయాంశమైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన తర్వాత సిద్ధరామయ్య, డీకే శివ కుమార్ చెరో రెండున్నరేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారనే ప్రచారం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు న్నరేళు పూర్తయిన నేపథ్యంలో, డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలు ఆయన ముఖ్యమంత్రి అవుతారనే తర హాలో వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటీవల అధిష్ఠానాన్ని ఒప్పించేందుకు వారు ఢిల్లీకి వెళ్లినట్టు ప్రచారం జరిగింది.

## భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్
## సూర్యకాంత్ ప్రమాణం.. శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని



భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జస్టిస్ సూర్యకాంత్‌కు శు భాకాంక్షలు తెలిపారు. ఆయన పదవీ కాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్' లో పేర్కొన్నారు. అనేక చారిత్రాత్మక తీర్పుల్లో భాగస్వామి అయిన జస్టిస్ సూర్య కాంత్, ఇటీవలి సంప్రదాయానికి భిన్నంగా దైవసాక్షిగా హిందీలో ప్రమాణం చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, హర్యానా ముఖ్యమంత్రి నాయిబ్ సింగ్ సైనీ హాజరయ్యారు. వీరితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, భూటాన్, కెన్యా, మలేషియా, బ్రెజిల్, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల ప్రధాన న్యాయమూర్తులు, ఇతర న్యాయమూర్తులు కూడా పాల్గొన్నారు. జస్టిస్ సూర్యకాంత్ సుమారు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును జస్టిస్ భూషణ్ ఆర్ గవాయ్ సిఫార్సు చేయగా, అక్టోబర్ 30న కేంద్ర ప్రభుత్వం ఆయన నియామకానికి ఆమోదం తెలిపింది. 1962 ఫిబ్రవరి 10న హర్యానాలో జన్మించిన జస్టిస్ సూర్యకాంత్, 1984లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 2000వ సంవత్సరంలో హర్యానాకు అత్యంత పిన్న వయస్కుడైన అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. అనంతరం పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా పనిచేసి, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆయన జాతీయ న్యాయ సేవల అథారిటీ (నల్సా)లో కూడా కీలక సేవలు అందించారు.

## మావోయిస్టుల బహిరంగ లేఖ.. ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

ఇందులో భాగంగా భద్రతా బలగాలతో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ మావోయిస్టులకు లొంగిపోవాలని సూచించింది. ఇటీవల జరిగిన పలు ఎన్ కౌంటర్లలో మావోయిస్టు కీలక నేతలు మరణించిన విషయం తెలిసిందే. పలువురు మావోయిస్టులు ఆయుధాలు వదిలిపెట్టి ప్రభుత్వానికి లొంగిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా మావోయిస్టులు ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. ఆయుధాలు వదిలిపెట్టి లొంగిపోవాలన్న ప్రభుత్వ సూచనపై ఈ లేఖలో సానుకూలంగా స్పందించారు. అయితే, ఆయుధాలు వదిలేందుకు తమకు కొంత సమయం కావాలని, వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సమయం ఇస్తే లొంగిపోతామని పేర్కొన్నారు. అప్పటి వరకు కూంబింగ్ ఆపరేషన్లను ఆపేయాలని, అడవులను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలను వెనక్కి పిలిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కూంబింగ్ ఆపరేషన్లు వెంటనే నిలిపివేయాలని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మావోయిస్టులు తమ లేఖలో విజ్ఞప్తి చేశారు. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈమేరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్(ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది.

**లేఖలో ఏముందంటే..**

"ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ ఆయుధాలను వదిలి వేయాలని భావిస్తోంది. అయితే, ఇందుకు ఫిబ్రవరి 15 వరకు సమయం కావాలి. ఈమేరకు గడువు ఇవ్వాలని ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. ఆయుధాలను వదిలి పెట్టాలన్న నిర్ణయంపై సహచరులను సంప్రదించి అందరి ఆమోదం పొందేందుకు సమయం పడుతుంది. కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. ఈ సమయంలో పీఎల్జీఏ వారోత్సవాన్ని నిర్వహించడం సహా అన్ని కార్యకలాపాలను ఆపేస్తాం. అదే సమయంలో కూంబింగ్ ఆపరేషన్లను ఆపేయాలని ప్రభుత్వాలను కోరుతున్నాం" అని మావోయిస్టులు తమ లేఖలో పేర్కొన్నారు.

## భారత్ అమ్ములపొదిలో 'నిశ్శబ్ద వేటగాడు'

మొదటి పేజి తరువాయి



రూపొందించిన 'మాహె' శ్రేణిలోని తొలి యుద్ధ నౌక ఐఎన్ఎస్ మాహెను నేడు లాంఛనంగా ప్రారంభించింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో-వాటర్ క్రాఫ్ట్ రాకతో భారత తీర రక్షణ సామర్థ్యం, జలాంతర్గాములను వేటాడే శక్తి గణనీయంగా పెరగనుంది. దీనిని దేశీయంగా నిర్మించిన సరికొత్త తరం తీరప్రాంత యుద్ధ నౌకగా నేవీ అభివర్ణించింది. ఈ యుద్ధ నౌక నిర్మాణం 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిలువుటద్దం పడుతోంది. ఇందులో 80 శాతానికి పైగా స్వదేశీ పరికరాలు, సాంకేతికతను వినియోగించారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ దీన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్టు.. నౌకా నిర్మాణ రంగంలో భారత్ సాధించిన ప్రగతికి, వ్యవస్థల అనుసంధానంలో మనకున్న నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. తీరానికి సమీపంలో ఉండే జలాల్లో వేగంగా, శత్రువుల కంటపడకుండా, అత్యంత కచ్చితత్వంతో కార్యకలాపాలు నిర్వహించేలా దీనిని ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ఐఎన్ఎస్ మాహెను ప్రధానంగా తీర ప్రాంతాల్లోని లోతు తక్కువ నీటిలో ఆపరేషన్ల కోసం రూపొందించారు. పెద్ద యుద్ధ నౌకలు వెళ్లలేని ఇరుకైన జలాల్లో ఇది సులువుగా కదలగలదు. యాంటీ-సబ్‌మెరైన్ ఆపరేషన్లతో పాటు, తీరప్రాంత గస్తీ, సముద్ర గర్భంలో మైన్‌లను అమర్చడం, నీటి అడుగున నిఘా వంటి కీలక బాధ్యతలను ఇది సమర్థంగా నిర్వర్తిస్తుంది. దీని పొడవు 78 మీటర్లు కాగా, సుమారు 1,100 టన్నుల బరువును మోయగలదు.

గంటకు 25 నాట్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించే ఈ నౌక, ఒకసారి ఇంధనం నింపుకుంటే 1,800 నాటికల్ మైళ్ల దూరం ప్రయాణించి, 14 రోజుల పాటు నిరంతరాయంగా విధుల్లో పాల్గొనగలదు. దాదాపు నిశ్శబ్దంగా ప్రయాణించే దీన్ని 'సైలెంట్ హంటర్' గా పిలుస్తారు. ఈ నౌకలో అత్యాధునిక స్వదేశీ ఆయుధ వ్యవస్థలను అమర్చారు. ఇంటిగ్రేటెడ్ కంబాట్ మేనేజ్‌మెంట్ సూట్, డీజిల్ ప్రొపల్షన్, అడ్వాన్స్‌డ్ పవర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, మీడియం-ఫ్రీక్వెన్సీ సోనార్, మల్టీ-ఫంక్షన్ సర్వైలెన్స్ రాడార్ వంటివి ఇందులో ఉన్నాయి. తేలికపాటి టార్పెడోలు, మల్టీ-రోల్ రాకెట్ లాంచర్లు, స్వీయ రక్షణ కోసం రిమోట్ కంట్రోల్డ్ 30 ఎంఎం గన్‌తో పాటు, మైన్‌లను అమర్చేందుకు ప్రత్యేక రైళ్లను కూడా అమర్చారు. మలబార్ తీరంలోని చారిత్రక పట్టణమైన మాహె పేరును ఈ నౌకకు పెట్టారు. దీని చిహ్నంపై కలరిపయట్టు యుద్ధ విద్యలో ఉపయోగించే 'ఉరుమి' అనే వంగే కత్తి చిత్రాన్ని ముద్రించారు. ఇది చురుకుదనాన్ని, కచ్చితత్వాన్ని, ప్రాణాంతకమైన సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఈ నౌక లక్షణాలు కూడా అవేనని నేవీ అధికారులు తెలిపారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ నుంచి నౌకాదళం ఆర్డర్ చేసిన ఎనిమిది నౌకల్లో ఇది మొదటిది. మిగిలిన ఏడు నౌకలు 2027 నాటికి నేవీలో చేరనున్నాయి. ఈ శ్రేణి నౌకలు పూర్తిస్థాయిలో విధుల్లోకి చేరాక, పాతబడిన అభయ్-క్లాస్ కార్వెట్‌ల స్థానాన్ని భర్తీ చేస్తాయి. తద్వారా హిందూ మహాసముద్ర ప్రాంతంలో, వ్యూహాత్మక తీర మండలాల్లో పనిచేసే శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసే భారత సామర్థ్యం మరింత బలోపేతం కానుంది.

# భూముల డబుల్ రిజిస్ట్రేషన్ లకు చెక్ పెట్టేలా సీఎం రేవంత్ ఫోకస్..

మొదటి పేజి తరువాయి



కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఇప్పటివరకు కేవలం వ్యవసాయ భూములకే పరిమితం చేసిన టైటిల్ విధానాన్ని, ఇళ్ళు, ఖాళీ స్థలాలకు వర్తింపజేయాలని భావిస్తోంది. దీని ద్వారా ఆస్తి యజమానులకు పక్కాగా యాజమాన్య హక్కు పత్రాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చోటు చేసుకుంటున్న అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల ఆక్రమణ వంటి అనేక అంశాలను సీరియస్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కోర్టులలో తేలని ఆస్తుల వివాదాలు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు గమనించిన ప్రభుత్వం రెవిన్యూ రిజిస్ట్రేషన్ల శాఖలను ప్రక్షాళన చేయాలని సంకల్పించింది. ఇందులో భాగంగా కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేసింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మానవ ప్రమేయాన్ని తగ్గించి అవినీతికి అడ్డుకట్ట వేయాలని భావిస్తున్న ప్రభుత్వం బ్లాక్ చైన్ టెక్నాలజీని ఇందులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఈ టెక్నాలజీ ద్వారా ఒకసారి ఆస్తి వివరాలు నమోదు చేస్తే, మళ్లీ ఆ ఆస్తిని సదరు వ్యక్తి ఇంకొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం ఉండదు. ఒక వ్యక్తి పేరు మీద అప్పటికే రిజిస్ట్రేషన్ అయిన ఆస్తిని మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఆ వ్యక్తిని సిస్టం అనుమతించదు. ఈ టెక్నాలజీ లో ప్రభుత్వ స్థలాలు, చెరువులు వాటికి సంబంధించిన భూములను, నిషేధిత జాబితాలో ఉన్న ఆస్తుల వివరాలను నిక్షిప్తం చేయడం వల్ల వాటిని ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తే, ఆ సాఫ్ట్వేర్ వెంటనే దానిని తిరస్కరిస్తుంది. దీనివల్ల సబ్ రిజిస్ట్రార్ల ప్రమేయం లేకుండానే అక్రమాలకు చెక్ పడుతుంది.డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించడానికి సర్వే నెంబర్ బ్లాక్ విధానాన్ని ప్రభుత్వం కఠినంగా అమలు చేయబోతుంది. ఈ కొత్త సిస్టంలో ఒక సర్వే నెంబర్లో ఎంత భూమి విస్తీర్ణం ఉంది.. అందులో ఎంత రిజిస్ట్రేషన్ అయింది.. మిగిలింది ఎంత భూమి ఉంది అనే వివరాలు పక్కాగా ఉంటాయి . ఉన్న భూమి కంటే ఒక గజం కూడా ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నించినా సాఫ్ట్వేర్ వెంటనే ఆ లావాదేవీని ఆపేస్తుంది. ఈ విధానం రియల్ ఎస్టేట్ మోసాలకు కూడా అడ్డుకట్ట వేస్తుంది. ఈ సాఫ్ట్ వేర్ తో రియల్ ఎస్టేట్ వెంచర్ల లో రోడ్లు, పార్కులు వంటి మౌలిక సదుపాయాల కోసం కేటాయించాల్సిన స్థలాన్ని కూడా ప్లాట్లుగా అవి మార్చేస్తున్న దానికి చెక్ పెట్టొచ్చు. ఈ టైటిల్ విధానం అమలులోకి వస్తే భవిష్యత్తులో ఆస్తిపై ఎవరి పేరు మీద ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఆస్తి ఉందనే పూర్తి వివరాలు ఒకే పత్రంలో అందుబాటులో ఉంటాయి. దీనివల్ల నకిలీ కి చెక్ పడుతుంది. ఆస్తి వివాదాలు బాగా తగ్గుతాయి. ఇక ఈ కొత్త విధానంలో 1983 నుంచి ఉన్న ఈసీ వివరాలను కూడా అనుసంధానం చేస్తారు. దీనివల్ల ఆ ఆస్తి గత 40 ఏళ్లుగా ఎవరెవరి చేతులు మారింది లింక్ డాక్యుమెంట్లు సరిగా ఉన్నాయా లేదా అన్న చరిత్రను కూడా స్పష్టం చేస్తుంది. ఏది ఏమైనా టెక్నాలజీ సహాయంతో ఖాళీ స్థలాలు, ఇళ్ల డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్ పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

## తపస్ నవాబ్ పేట్ మండల అధ్యక్షులుగా సి. రాజేందర్ , ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ మండల నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికలు వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి చంద్రమౌళి సమక్షంలో స్థానిక తపస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులుగా సి. రాజేందర్ (ఎం.పి.పి.ఎస్. మాదిరెడ్డి పల్లి) ప్రధాన కార్యదర్శి గా శ్రీరామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్తగడి అంజిరెడ్డి మాట్లాడుతూ తపస్ విద్యారంగా సమస్యలు సాధించడంతోపాటు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా బాధ్యతాయుతంగా పనిచేస్తుందని తెలియజేస్తూ నూతనంగా ఎన్నిక అయిన మండల బాధ్యులు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి సంఘాన్ని మరింత విస్తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు అనంత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోమ కమల్ రెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ ప్రసాద్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాంతికని మైన్ మీద ధర్నా

### 44 కార్మిక చట్టాల రద్దును వ్యతిరేకిద్దాం

### కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తున్న మోడీ ప్రభుత్వం

### సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలి



**అక్షరాలు విజేత బెల్లంపల్లి :** శాంతిఖని గని (24/11/2025) ఉదయం ఫస్ట్ షిఫ్ట్ లో అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మంతెన రమేష్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేశ్ శాంతీఖని మైన్ పిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త లేబర్కోడ్ ల వల్ల కార్మికులకు ఎంతో అన్యాయం జరుగుతుందని, కాబట్టి ఈ కొత్త కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో కూడా కార్మిక వ్యతిరేక విధానాల పై ఏఐటియుసి చేసిన పోరాటాల చరిత్రను గుర్తు చేశారు. గనిలోని పలు సమస్యల పై చర్చించిన అనంతరం మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి యాజమాన్యానికి మెమొరాండం అందించారు.ఈ కార్యక్రమంలో రత్నం ఐలయ్య ,వర్కింగ్ ఇన్స్పెక్టర్లు మిట్టపల్లి రమేష్, మైన్స్ కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, మహంకాళి సంతోష్, రామక్రిష్ణ, శ్రీకాంత్ , సేఫ్టీ కమిటీ సభ్యులు, క్యాంటీన్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు నాయకులు , కార్మికులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ చీరల పంపిణీ...



**అక్షర విజేత కృష్ణ :** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ పండుగలు గుర్తులేక పోవడం దారుణమని మహిళలకు ఇస్తున్న చీరలు ఏ పండుగ కోసం ఇస్తున్నారో చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడెబల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ చెవిటోళ్ళ అమరేష్ డిమాండ్ చేశారు గుడెబల్లూరు గ్రామంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తుందని,రెండేండ్లలో గుర్తుకు రాని చీరల పంపిణీ ఇప్పుడేలా గుర్తుకొచ్చిందన్నారు గ్రామాలలో ఇస్తున్న చీరలు మహిళసంఘాల సభ్యులకు మాత్రమే ఇస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దసరా పండుగ సందర్భంగా 18 ఏండ్లు పై బడిన ప్రతి ఆడబిడ్డకు కెసిఆర్ ప్రభుత్వం ఇంటింటికి చీరల పంపిణీ చేసిందన్నారు

## కొత్లాపూర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ ఆదేశాలమేరకు సోమవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేయడం అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వైద్యనాథ్ డీలర్ రాములు నల్లోల్ల ప్రభాకర్ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ కోమారి మన్మోహన్ మల్లికార్జున్ ఉపసర్పంచ్ రాములు మార్కెట్ డైరెక్టర్ శివరాజ్ నీలి ప్రభు బస్వారాజ్ మధుకర్ యువనాయకులు మోహన్ రెడ్డి హన్మంత్ రెడ్డి శీలపల్లి నవీన్ బి బి కే లు ప్రకాష్ బాలకృష్ణ సత్యనారాయణ పరిగి క్రిష్ణ మోహన్ ముకేశ్ మాజీ వార్డ్ మెంబర్ ఈడిగి వెంకటేష్ కావాలి బిచ్చయ్య సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్నె సంగమేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లికార్జున శతకము



### సీసము (78)

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ముఖము ముందర మాట ముద్దుగా నాడుచు వెన్ను పోటు పొడిచి వెతలు పెట్టు తగవులన్ బెట్టుచు తనకేమి తెలుసని చాటు మాటుగ నుండి చేటు దెచ్చు తన పంతమే నెగ్గ తలుచు చుండును గాని పక్క వారల మేలు పట్ట నీడు మంచిపనుల లోన కొంచెమైనను జేయ మనసు పెట్టడు , తాను మార బోడు తేటగీతి కపట నరులను మార్చుట కష్ట మాయె విషపు మనుషుల మార్చగా వేగ రమ్ము శరణుశరణయ్య! కాపాడు శంకరయ్య! ధరణి శ్రీశైల మల్లయ్య ! దండ మయ్య! బండి మల్లికార్జున్

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది ఎమ్మెల్యే రేవూరి..!

### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధికి మహార్దశ

### గుడెప్పాడ్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి




**అక్షర విజేత: హన్మకొండ/ఆత్మకూరు :** సోమవారం ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి నాణ్యతమైన సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ%న% పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

## డిసిసి అధ్యక్ష పదవి రగిల్చిన మనోవేదన

### జిల్లా పదవులకు వికారాబాద్ ప్రాంత నాయకులు అర్హులు కారా ?

### వికారాబాద్ నాయకులపై అధిష్టానానికి నమ్మకం సన్నగిల్లిందా?

### అధినాయకత్వం మదిలో మరో కోణం దాగి ఉందా

### వికారాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుల మనోవేదన




**అక్షర,విజేత వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పునః ప్రతిష్ఠ చేసిన ప్రధాన నాయకులకు డిసిసి అధ్యక్ష పదవి మనోవేదనను మిగిల్చింది. పార్టీ వీడకుండా బలోపేతానికి కృషి చేసిన నాయకులకు అధినాయకత్వం మొండి చేయి చూపడం సమంజసం కాదని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి ఇప్పటివరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి అందని ద్రాక్షలా మిగిలింది. వికారాబాద్ ప్రధాన నాయకులు జిల్లా అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించలేరని అధినాయకత్వం భావించిందా? లేదా మరో కోణం ఇమిడి ఉందా అనే అనుమానం నాయకులు, గుసగుసలాడుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమ పోరాటం చేసినందుకు నాయకులపై పలు సెక్షన్లలో పోలీసులు కేసులు నమోదు చేసిన విషయాన్ని అధినాయకత్వం గుర్తించలేదా అని నాయకులు ప్రశ్నిస్తున్నారు. వికారాబాద్ జిల్లా ఏర్పడడానికి పట్టణ కేంద్రంలో 23 రోజుల పాటు రిలే నిరాహార దీక్ష చేసిన కార్యక్రమాలు అధినాయకత్వం దృష్టికి రాలేదా అని నాయకులు గుర్తు చేస్తున్నారు. తమ స్వంత డబ్బులతో వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ప్రతి సమావేశాన్ని విజయవంతం చేసిన అంశం కూడా అధినాయకత్వం గుర్తించలేకపోవడం విస్మయం కలిగించిందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి గతంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డి వల్లనే పదవి దక్కిందని నాయకులు గుర్తు చేశారు. నియోజకవర్గంలోనే చతికిలబడిన కాంగ్రెస్ పార్టీని పునరుత్తేజం కలిగించిన ప్రధాన నాయకుల సేవలను అధినాయకత్వం గుర్తించకపోవడం విడ్డూరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్ర నాయకులకు జిల్లా అధ్యక్ష పదవి దక్కకుండా ఇతర ప్రాంతానికి చెందిన నాయకునికి సహాయ సహకారం అందించడంలో ఆంతర్యం ఏమిటోనని నాయకులు చర్చించుకుంటున్నారు. వికారాబాద్ నియోజకవర్గ నాయకులను కూరలో కరివేపాకులా అధినాయకత్వం ఉపయోగించుకున్నదని సన్నిహితులతో ప్రధాన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటా మార్కెట్ యార్డులో జరిగే అవకతవకలను అరికడతాం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ చొరవ మరువలేనిది

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ షాబాద్ నాగిరెడ్డి




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ షాబాద్ నాగిరెడ్డి అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన మెంబర్ షాబాద్ నాగిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, స్వయంగా నేను రైతునని, రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తినని అన్నారు. 16 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని, అధిష్టానం నన్ను గుర్తించి మార్కెట్ కమిటీ మెంబర్ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి చొరవ మరువలేనిదని అన్నారు. మార్కెట్ కమిటీ మెంబర్ పదవి ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రస్తుతం కొన్ని అవకతవకలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో రైతుల సమస్యలను వ్యవసాయ మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. మార్కెట్ యార్డ్ కు వచ్చే రైతుల దగ్గర 2 శాతం వరకే తీసుకోవాలని, అలా జరగకుండా 3 శాతం వరకు వసూలు చేస్తున్నారని, బీట్లలో నాలుగు శాతం తీసుకోవాలని ప్రస్తుతం 10 శాతం వరకు తీసుకుంటున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్ లో వర్జినల్ బిల్లు ఇవ్వకుండా డూప్లికేట్ బిల్లు ఇస్తున్నారని, భవిష్యత్తులో అలా జరగకుండా ఒరిజినల్ బిల్లు ఇప్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు. రైతుల దగ్గర సంచి బాజు కిలో అదనంగా మరొక కిలో తీసుకుంటున్నారని, బస్తా బరువు ఎంత ఉంటే అంతే తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులమందరం సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని అన్నారు.

## మహిళల అభ్యున్నతికి పెద్దపీట

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### నియోజకవర్గానికి 92 వేల చీరలు.

### మొదటి విడతలో 50 వేల ఇందిర చీరలు పంపిణీ.

### మహిళల ఆత్మగౌరవానికే ప్రతికగా ఇందిరమ్మ చీరలు.

### షాద్ నగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే




**అక్షర విజేత, షాద్నగర్ :** మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆయా మండలాల అధికారుల సమక్షంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళా సమాఖ్య సభ్యురాలు అదేవిధంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ చీరల పంపిణీ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోజయ్య, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాది జెడ్పిటిసిలు తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, షాద్ నగర్ మైనార్టీ నేతలు జమ్రుద్ ఖాన్, ఎండి సర్వర్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, మహిళా సమాఖ్య నాయకురాలు అరుంధతి రెడ్డి, రఘునాయక్, వీరేశం, జగదీశ్వరప్ప, శ్రీధర్ రెడ్డి, హరీందర్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్, హాజిపల్లి సుదర్శన్ స్థానిక ఎమ్మార్వో నాగయ్య, ఎంపీడీవో బన్సిలాల్ తదితరులతో పాటు ఏపీఎం భగవంతు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితువు పలికారు. ప్రతీ మహిళకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ చీరలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చీరల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 92 వేల చీరలు ప్రభుత్వం పంపిణీ చేయబోతుందని, ఇందులో మొదటి విడుదల 50 వేల చీరలు ప్రస్తుతం గ్రామీణ ప్రాంత మహిళలకు తొలి విడతలో చీరలను పంపిణీ చేస్తున్నారని, ఆయన వివరించారు. గతంలో గతంలో ప్రభుత్వం ఇచ్చిన పంటచేలా రక్షణకు కట్టుకున్నారని అలా కాకుండా ఇప్పుడు ప్రభుత్వం ఎంతో జాగ్రత్తలు తీసుకుని సిరిసిల్ల చేనేత కార్మికుల ద్వారా చీరలను తయారు చేయించి ప్రత్యేకంగా ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేస్తున్నామని అన్నారు. నేత కార్మికులకు ఈ పనులు అప్పజెప్పినందుకు ఎంతో నాణ్యంగా చీరలు తయారు చేయడం జరిగిందని దీంతో ఆలస్యం జరిగినందుకు దసరాకు మహిళలకు చీరలు ఇవ్వలేదని ఇప్పుడు మంచి చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇంకా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రభుత్వం మహిళల పేరుతోనే మంజూరు చేస్తోందని, మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరిగేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే స్థానిక అధికారులకు సూచించారు..



## మహిళఉన్నతి తెలంగాణ రాష్ట్ర ప్రగతి

**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'ఇందిరా మహిళాశక్తి' చీరలను స్థానిక గ్రామపంచాయతీకార్యాలయాలలో మహిళలకు మండల అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 18 సంవత్సరాల వయసు పైబడిన మహిళలందరికీ ఇందిరామహిళా శక్తి చీరలను మహిళాసంఘాల ద్వారా ప్రతి మహిళకు బొట్టుపెట్టి చీరలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ చీరలు పంపిణీ కార్యక్రమంలో రాయికల్ మండల అభివృద్ధి అధికారి బింగిచిరంజీవి, ఎంపీ ఓ సుష్మ, ఏ.పీ.ఎం. పోతు నరహరి ఆర్.ఐ. పద్మయ్య, సీ.సీ.లు గంగారం,సుజాత, లావణ్య మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల,గ్రామ సమైక్య కార్యవర్గ సభ్యులు, వి.వో. ఏ.లు, మహిళాసంఘాల, సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# ఖమ్మం రైల్వే స్టేషన్ లో గంజాయి పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు

**అక్షర విజేత ఖమ్మం :** ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఖమ్మం వన్ టౌన్ ఎస్సై మౌలానా మరియు సిబ్బంది వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా, ఉదయం 8 గంటల సమయంలో ఖమ్మం రైల్వే స్టేషన్ ఆవరణలో ఆటో స్టాండ్ వెనకాల ఇద్దరు వ్యక్తులు రెండు సూపర్ బ్యాగులతో అనుమానాస్పదంగా కనబడుతూ పోలీసులను చూసి పారి పోవుటకు ప్రయత్నించగా, పోలీసులు వారిని పట్టుకుని విచారించగా వారు గంజాయి వ్యాపారం చేస్తున్నామని అంగీకరించినారు. వీరిద్దరూ గంజాయిని ఒరిస్సాలోని సందీప్ కుమార్ బుయ వద్ద తక్కువ ధరకు కొని ట్రైన్ మార్గం ద్వారా ప్రయాణించి పూణేలో నివాసముండే అతుల్ సదాశివ్ అవాద్ కి ఎక్కువ ధరకు అమ్ముకొని లాభాలు గడిస్తున్నారు. వీరు నిన్న రెండు సూపర్ బ్యాగులలో 50 కేజీల గంజాయిని తీసుకొని పలాస వద్ద కోణార్క్ ట్రైన్ ఎక్కి పూణే వెళ్తుండగా, ఖమ్మం సమీపంలో రైల్వే పోలీస్ వారు అనుమానంతో వీరు ప్రయాణిస్తున్న ట్రైన్ భోగిలను తనిఖీ చేస్తుండగా పట్టుబడతామేమో అనే భయంతో వీరిద్దరూ ఖమ్మంలో రెండు సూపర్ బ్యాగులలో గల గంజాయిని తీసుకొని ట్రైన్ దిగినారు. వీరి వద్ద నుండి రెండు సూపర్ బ్యాగు లలో కలిపి మొత్తం 25 బ్రౌన్ కలర్ కలిగిన ప్యాకెట్లను పంచనామా నిర్వహించి స్వాధీన పరచుకోవడం జరిగింది. స్వాధీనపరచుకున్న 25 ప్యాకెట్ల లో గల గంజాయి బరువు 50.137 కేజీలు. స్వాధీనం పరుచుకున్న గంజాయి విలువ సుమారు 25,06,850/- ఉంటుంది. పుష్కర్ పరిచ్ఛ అనే ముద్దాయిపై 2023 వ సంవత్సరంలో నెలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ వారు ఇతని వద్ద గంజాయిని సీజ్ చేసి ఇతన్ని జైలుకు పంపినారు. అరెస్టు చేసిన ఇద్దరు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచయడం జరుగుతుంది.

**ముద్దాయిల వివరములు:**

1. పుష్కర్ పరిచ్ఛఏ రాహుల్ %ూ/శీ% పొంచుమోనా పరిచ్ఛ, 45సం.లు, క్రిస్టియన్, కూలి, తరంగడ గ్రామం, పరాలఖేముడి తహసిల్, గజపతి జిల్లా, ఓడిస్సా రాష్ట్రం.
2. సంతోష్ పైకా తండ్రి గోఖుల్ పైకా, 28సం.లు, ఎస్ టి -ఆదివాసి, కూలి, ఆర్ వో అఖిలి గ్రామం, యహోన తహసిల్, గజపతి జిల్లా, ఓడిస్సా రాష్ట్రం
3. సంజిత్ కుమార్ బుయ ఆర్ వో బోరిపోదర్ గ్రామం, బెల్లంగుంత తహసిల్, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం
4. అతుల్ సదాశివ్ అవాద్ పూణే, మహారాష్ట్ర రాష్ట్రం.



# దీక్షా దివస్ ను విజయవంతం చేద్దాం









## బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎంపీ నామ పిలుపు.

## జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ.

**అక్షర విజేత ఖమ్మం:-** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29వ తేదీన జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని గులాబీ శ్రేణులకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన పలు చోట్ల పార్టీ శ్రేణులతో సమావేశమై దీక్షా దివస్ విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు అలానే ఖమ్మం నగరంలో పర్యటించిన ఆయన ముందుగా బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాదరావు సోదరుడు మధుసూదన రావు కుమార్తె రేష్మా చౌదరి వివాహం పృథ్వీ కృష్ణ తో ఇటీవల జరగగా ఖమ్మం కార్పొరేషన్ లో వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిక్కిలినేని నరేంద్ర మాతృమూర్తి ప్రమీల రాణి ఇటీవల మృతి చెందగా నేడు దశదిన కర్మ ఖమ్మం లోని ఓ ప్రైవేట్ రిసార్ట్స్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి నామ పాల్గొని ప్రమీల రాణి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుమారులు నరేంద్ర, నాగరాజు కుటుంబ సభ్యులు నామ పరామర్శించారు. ఆ తర్వాత టిడిపి ఆవిర్భావ జిల్లా అధ్యక్షులు దివంగత నేత కుతుంబాక బసవనారాయణ సతీమణి సరస్వతి అధ్యాపకారాలుగా పదవి విరమణ చేసి ఇటీవల వయోభారంతో మృతి చెందిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా ఒక రిసార్ట్ లో నిర్వహించిన ఆమె పెద్ద కర్మకు కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుమారులు పంచాయత్ రాజ్ డీ.ఈ శ్రీనివాస్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీధర్, డాక్టర్ శ్రీరామ్ సహ కుటుంబ సభ్యులను నామపరామర్శించారు. అనంతరం వైరా పట్టణం లో పర్యటించి శాంతి నగర్ లో మాజీ సర్పంచ్ ,పార్టీ మహిళా విభాగం నాయకులు సక్కుబాయి నివాసానికి వెళ్లి ఇటీవల కాలు ఫ్రాక్చర్ కాగా వివరాలు అడిగి తెలుసుకొని వారిని పరామర్శించారు అలానే వైరా పట్టణం లోని మధిర రోడ్డు నందు సుందరయ్య నగర్ లో నివాసం ఉంటున్న రిటైర్డ్ టీచర్ నాగబత్తిని భాస్కర్ రావు, నాగవేణి ల కుమారుడు సత్యర్థి వివాహం ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, కనకమేడల సత్యనారాయణ, బెల్లం వేణు, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, బాణాల వెంకటేశ్వర్లు, మరికంటి రేణుబాబు, మాజీ ఎంపీపీ కృష్ణార్జున రావు, షేక్ లాల్ మహమ్మద్, జవ్వాజి పెద్ద భద్రయ్య, వెంకట అప్పారావు, కామినేని శ్రీనివాసరావు, మాదినేని ప్రసాద్, దొంతెబోయిన వెంకటేశ్వరరావు, దేవరాజు, ఏదునూరి శ్రీను, గోపి, గోపాలరావు, వాసు, సత్యం బాబు, చక్రవర్తి, సత్యానందం, యువనాయకులు కృష్ణ ప్రసాద్, రాంబాబు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల భీమా పెంపు పై అవగాహన సదస్సు





**అక్షర విజేత ఖమ్మం:** ఈ అవగాహన కార్యక్రమం ఖమ్మం పట్టణ తాపీ మేస్త్రీల భవనంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులకు (ఏఐటీయూసీ, సీఐటీయూ, ఇఫ్ట్ , టుసి %ు% ఖమ్మం పట్టణ తాపీ మేస్త్రీల సొసైటీ) మరియు పనివారు దాదాపు 150 మంది కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఖమ్మం కార్మిక కమిషనర్ కె.విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ అర్థం అయ్యేలాగా గవర్నమెంట్ భీమాపై అవగాహన కల్పించారు... భీమా పెంపుపై అవగాహనతో పాటు క్లెయిమ్ లు ఏవిధంగా దాఖలు చేసుకోవాలి. కొత్తగా పని వారు ఏ విధంగా నూతన కార్డులను ఏ విధంగా నమోదు చేసుకోవాలి మరియు రెన్యువల్ ఎలా చేసుకోవాలి. వివిధ సంక్షేమ పథకాలను మీసేవ ద్వారా ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి అనేటువంటి విషయాలపై పూర్తిగా అవగాహన కల్పించారు. ఖమ్మం జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరపున 10 రోజుల పాటు నిర్వహించనున్న "అవగాహన సదస్సులు సామాజిక భద్రత పథకాలు" కార్యక్రమాన్ని జిల్లా కార్మిక కమిషనర్ కే విజయభాస్కర్ రెడ్డి బోక అవగాహన గోడపత్రాన్ని ఆవిష్కరించారు.

**కమిషనర్ కార్మిక కమిషనర్ కే విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ**

నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు పొందడానికి బి ఓ సి డబ్ల్యూ రిజిస్ట్రేషన్ రీన్యువల్ తప్పనిసరి అని, అందరూ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ది.24 జులై 2025 నుండి ప్రమాద బీమా 6.30 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగింది, సహజ మరణం 1.30 లక్షల రూపాయల నుండి 2 లక్షల వరకు పెంచడం జరిగింది.. అంగవైకల్య సహాయం 5. లక్షల వరకు పెంచడం జరిగింది. ఇప్పటివరకు 119 మంది మీ సేవ ద్వారా అప్లై చేసుకోగా, ఇందులో 32 మందికి దాదాపు 64 లక్షలు రూపాయలను లబ్ధిదారుల ఖాతాలో నగదును జమ చేయడం జరిగింది. ప్రధాన సంక్షేమ పథకాలు ప్రమాద మరణ సహాయం 10,00,000సహజ మరణ సహాయం 2,00,000 వైకల్య సహాయం 5 లక్షల వరకు.పెళ్లి కానుక 30,000 ప్రసూతి సహాయం 30,000 హాస్పిటలైజేషన్ రిలీఫ్ రోజుకు ?300నమోదు లేని కార్మికులు పని ప్రదేశంలో మరనిస్తే సహాయం %- ?%50,000ఆయుష్మాన్ భారత్ 5 లక్షలు 10 రోజుల అవగాహన కార్యక్రమం (24-11-2025 నుండి 03-12-2025 వరకు) బోక కార్మికుల సంక్షేమం కోసం రూపొందించిన ఈ 10 రోజుల అవగాహన సదస్సులు,ప్రతి కూలీకి ప్రభుత్వ పథకాలు చేరేలా చేయడమే లక్ష్యం.జిల్లా కార్మిక శాఖ,యూనియన్లు, కాంట్రాక్టర్లు,స్థానిక సంస్థలు సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారులు ఓ. రమేశ్ మరియు వెంగమాంబ పాల్గొన్నారు.

# ఖమ్మం లో పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నామా, సండ్ర వెంకట వీరయ్య







**అక్షర విజేత ఖమ్మం :-** నేడు ఖమ్మం నందు పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ %ు% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. సీనియర్ రాజకీయ నాయకులు కీర్తిశేషులు పుతుంబాక బసవనారాయణ సతీమణి సరస్వతి దశ దిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది . ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాతృమూర్తి ప్రమీల రాణి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశ దిన కార్యక్రమానికి హాజరై, చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల వెంకటప్పారావు, గంగవరపు లక్ష్మీ దయాకర్, చీకటి రాంబాబు, గుడ్డేటి మాధవరావు, , కృష్ణ ప్రసాద్, కనకమేడల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..



**అక్షర విజేత యాదాద్రి :** యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజకు రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు..అయ్యప్ప నామస్మరణతో జరిగిన పడి పూజ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తింది.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తనను తీసుకువస్తుందని,ఈర్ష్యా ద్వేషాలను తొలగించి సమాజం పట్ల కరుణ భావన పెంచుతుందని పేర్కొన్నారు..41 రోజుల మండల దీక్షలో కనిపించే నియమాలు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తాయని చెప్పారు..అయ్యప్ప ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంత్రి అభినందనలు తెలిపారు..



# పరకాల ఎమ్మెల్యే రేవూరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇనుగాల..!





**అక్షర విజేత:హన్మకొండ :** హనుమకొండ జిల్లా భవాని నగర్ లోని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో హనుమకొండ డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన కూడా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిని డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన కాంగ్రెస్ నేతలు

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ది దారులు సద్వినియోగం చేసుకోవాలని



**అక్షర విజేత, చేవెళ్ల :** మొయినాబాద్, జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, ముడిమ్యాల చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ తెలిపారు. సోమవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధిలోని పలుగుట్ట గ్రామానికి చెందిన పీసరి నాగమణికి రూపాయలు 60, 000. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ రాములు డైరెక్టర్లు పాండు యాదవ్ నరేందర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం..

## నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి..





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్.. భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందన్నారు.. ఇటీవల బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎన్డీఏ కూటమికి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని పేర్కొన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు చందుపట్ల అనిల్.. రహీం ధ్రువ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన నియోజకవర్గ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్





**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ నియోజకవర్గంకి చెందిన పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ... వారి వెంట పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మిక్కిలినేని ప్రమీల రాణి కి నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్



**అక్షర విజేత ఖమ్మం :** కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాతృమూర్తి మిక్కిలినేని ప్రమీలారాణి ఇటీవల మరణించగా.. సోమవారం ఖమ్మంలోని సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన ఆమె దశదిన కర్మకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ హాజరై.. ప్రమీలారాణి చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల - నరేంద్ర దంపతులను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిరంజన్, తెలంగాణ ఉద్యమకారులు పద్మాచారి, కాంగ్రెస్ పార్టీ 60వ డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, నాయకులు చారి, తదితరులు పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు ని సన్మానించిన చామకూరి



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నాగాండ్ల దీపక్ చౌదరి ని నియమించిన సందర్భంగా 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ఇంటికి వెళ్లి నాగండ్ల దీపక్ చౌదరి ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, గోపాల్, గణేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# గారకుంట తండా ఏకగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధికి 20 లక్షలు

### హెచ్.వై.ఎస్ బ్రదర్స్ సభ్యుడు గుగులోతు సందీప్ నాయక్



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలోని గారకుంట తండా గ్రామపంచాయతీలో ప్రజలు ఏకగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయల నిధులు కేటాయించనున్నట్లు హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ సభ్యులు గుగులోతు సందీప్ నాయక్ ప్రకటించారు. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా గ్రామాభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని ఆయన గ్రామస్తులను విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని పనిచేసే వ్యక్తిని సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని సూచించారు. గ్రామంలో 450 మహిళా ఓటర్లు, 450 పురుష ఓటర్లు ఉన్నారని పేర్కొంటూ అందరూ ఒకే తాటిపై నిలిచి గ్రామ ప్రగతికి సహకరించాలని పిలుపునిచ్చారు. సందీప్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో నిలిచిపోయిన అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం, ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్, ప్రత్యేక ఆటస్థలం, అంగన్వాడి భవనం, సేవాలాల్ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం వంటి సేవా కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని మండలంలో ప్రముఖ అభివృద్ధి గ్రామంగా మార్చే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు, యువకులు, ఓటర్లు ఉత్సాహంగా హాజరై సహకరించాలంటూ కోరారు

# కీతవారిగూడెంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో పేద కుటుంబాలకు మొత్తం మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు షేక్ మున్ని, సైదులు, నాగరాజు, సత్యవతి, భాస్కర్, సత్యవిజయలకు చెక్కులను అందజేశారు. ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే చాంద్ మియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్

### చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం పూర్తిగా ఉంటుంది.





**అక్షర విజేత, కాప్రాచర్లపల్లి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారం పూర్తిగా ఉంటుందని డివిజన్ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్ అన్నారు. సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ సాయి గణేష్ నగర్ లో 19లక్ష రూపాయల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు వేమూరి మహేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు డప్పు గిరిబాబు, కనకరజ్ గౌడ్, నర్సింహ, అనందరజ్, రెడ్డి నాయక్, బాలరాజు, అనిల్, శ్రీశైలం, శ్రీనివాస్ నాయక్, సాగర్ గౌడ్, రాము, వెంకటేష్, సాయిబాబా,శేఖర్, రఘు, పాషా, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# తపస్ ఊట్కూర్ మండల అధ్యక్షులు గా కుంటిమారి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గోపాల్ ఏకగ్రీవ ఎన్నిక









**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ఊట్కూరు :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్థానిక శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో తపస్ రాష్ట్ర మరియు జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తపస్ ఊట్కూర్ మండల అధ్యక్షులు గా కుంటిమారి కృష్ణ మరియు మండల ప్రధాన కార్యదర్శి గా గోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తపస్ జిల్లా సమన్వయ కర్త నర్సింగప్ప ప్రకటించారు , ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తపస్ ఎల్లవేళలా ముందుంటుందని కొనియాడారు మండలంలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు విద్యార్థుల విద్యా ప్రగతికి రాబోవు రోజుల్లో సంఘం తరపున సేవలు విస్తృతం చేస్తామని చెప్పారు..

# బురాన్ పల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

### మహిళల ఉన్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### చీర, సారె తెలంగాణ సంప్రదాయం

### అన్నగా ఆడపిల్లలకు ఇందిరమ్మ సారె అందిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పి.మనోహర్ గౌడ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మహిళల ఉన్నతే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్ అన్నారు. ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని కొనియాడారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని బురాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి చీరల కార్యక్రమం పేరిట పంపిణీ చేశామని స్పష్టం చేశారు. మహిళా సంఘాల సభ్యులకు, 18 ఏళ్ళు నిండిన ఆడపడుచులు అందరికీ చీరలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గ్రామానికి మొత్తం 120 చీరలు వచ్చినవని ఆయన తెలిపారు. 2025 నవంబర్ 24 సోమవారం 74 చీరలు పంపిణీ చేశామని స్పష్టం చేశారు. మిగిలిన 46 చీరలను మరుసటిరోజు పంపిణీ చేస్తామని వెల్లడించారు.

# డిసిసి అధ్యక్ష పదవి పామేనా భీమ్ భరత్ కు ఇవ్వాలి

### కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న నాయకుడు

### నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి పామేన భీమ్ భరత్ కే ఇవ్వాలని నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్ అన్నారు. సోమవారం నవాబ్ పెట్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, పామేనా భీమ్ భరత్ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న నాయకుడని కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అన్నా అంటే నేనున్నానని మనోధైర్యాన్ని ఇచ్చిన నాయకుడని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 256 ఓట్ల తేడాతో గెలిచాడని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చాడని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడు పామేనా భీమ్ భరత్ అని అన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు పామేనా భీమ్ భరత్ అనే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన నాయకుడు పామేనా భీమ్ భరత్ అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఆయనకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ ముదిరాజ్ అన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది









### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**అక్షర విజేత,గణపురం :** గణపురం మండలం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై,మహిళలకు చీరలను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు యజమానులను చేయడం, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ లాంటి ఎన్నో కార్యక్రమాలను ఇస్తున్నట్లు తెలిపారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీపలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.2,88,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.అనంతరం కర్కపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో కర్కపల్లి ఆర్ అండ్ బీ రోడ్డు నుండి సబ్బిడికుంట వరకు, రూ.50 లక్షలతో కర్కపల్లి ఆర్ అండ్ బీ రోడ్డు నుండి మామిళ్ళ గడ్డ వరకు నూతనంగా నిర్మించిన రోడ్లను ప్రారంభించారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో మేకల మండి చుట్టూ రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ మరియు రూ.30 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభించారు. అదేవిధంగా, రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్ - ఎమ్మెల్యే బండారి

### చిలకనగర్ డివిజన్లో 1 కోటి 10 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

### ముఖ్య అతిథి హాజరైన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్..

### అభివృద్ధిలో నంబర్ 1 డివిజన్ గా చిల్కానగర్ అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొనియాడారు..





**అక్షర విజేత,ఉప్పల్ చిలకనగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండల్ చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 10 లక్షల రూపాయలతో పలు కాలనీలో బస్తీల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బీరప్ప గడ్డ మస్జిద్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో పలు వీధుల్లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులకుఈస్ట్ కళ్యాణపురి మరియు బ్యాంక్ కాలనీ లోనీ ఉద్యానవనాల్లో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో పలు మౌలిక వసతుల ఏర్పాటుకుపిల్లల ఆట పరికరాలు ప్లే ఎక్విప్మెంట్,వాకింగ్ ట్రాక్, వాచ్మెన్ రూమ్, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు పనులకు కళ్యాణ్ పూరి లో నూతన వాటర్ పైప్లైన్ ఏర్పాటుకుచిల్కానగర్ అంబేద్కర్ స్టాచ్యూ వెనుక నుండి డాక్టర్ అశోక్ హాస్పిటల్ క్లినిక్ వరకు సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ కి అత్యధికంగా అభివృద్ధి పనులకు నిధులు సేకరించామని ఇప్పటికీ 100 కోట్ల రూపాయలు దాటాయని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని పెద్ద ఎత్తున నిధులు సేకరించే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలుతెలిపారు.కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు, బస్తీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేము సైతం యువత కోసం యువతకు,విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం ప్రత్యేక మోటివేషనల్ కార్యక్రమం








**అక్షర విజేత మహేశ్వరం :** యువత భవిష్యత్తును మెరుగుపరచాలన్న లక్ష్యంతో, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్స్,ఉన్నత పోలీస్ అధికారులతో కలిసి ఒక భారీ అవగాహన కార్యక్రమం తుమ్మలూరులో నిర్వహించడం జరిగింది.విద్యార్థులకి తల్లిదండ్రుల యొక్క గొప్పతనం తెలిసేలా ఆయా విషయాలపై మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్, అవగాహన కల్పించటం జరిగింది. అలాగే యువత క్రమశిక్షణగ మెలగాలని ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలని రాభోయే రోజులలో మంచి ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు, ఈ కార్యక్రమ నిర్వాహకులు కటికల.యాదగిరి మాట్లాడుతూ తుమ్మలూరు గ్రామంలోని విద్యార్థులు, యువతను మంచి మార్గంలో నడిపించి, సత్ప్రవర్తనతో పెంపోందిస్తమని. గ్రామంలోని ప్రతి విద్యార్థికి, యువతకి విద్య, ఉద్యోగంలో ప్రోత్సాహం అందిస్తమన్నారు, సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రంగ్స్,మాదక ద్రావ్యాలకి ఆకర్షితులవుతు విలువైన జీవితాన్ని పాడు చేసుకోవద్దన్నారు. ఈ విషయాలపైన పోలీసులు కఠినంగా వ్యవహారించాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లితండ్రులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి లో కొత్తగా ఏర్పాటు చేసిన ఆల్వాల్ ఆబ్కారీ శాఖ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన బండారి లక్ష్మారెడ్డి..

### న్యాయ పరిరక్షణలో ఆబ్కారి శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి..

**అక్షర విజేత, మల్కాజ్గిరి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్కాజ్గిరి మండల పరిధిలోని ఆర్.కే.నగర్ లోని శ్రీ పంచమి హెూటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్వాల్ ఆప్కారి శాఖ కార్యాలయాన్ని మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాలుగోని కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భద్రత చట్టం న్యాయం పరిరక్షణలో ఆబ్కారి శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కొత్త స్టేషన్ ప్రారంభంతో అక్రమ మద్యం రవాణా, వినియోగంపై మరింత కట్టడి. సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజలకు సేవ చేయడంలో అధికారులు సమర్థంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్కారి విభాగం అధికారులు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి, అల్వాల్%-%మల్కాజ్గిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్.ఐ లు కుమార స్వామి, సంధ్య రాణి, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, అలాగే జేఏసీ నాయకులు వెంకన్న, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, చిన్న యాదవ్, సురేష్, శరణ గిరి, హేమంత్ రెడ్డి, సాయి గౌడ్, సంపత్ యాదవ్, ఉపేందర్ , నర్సింగ్ రావు, శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపు గుర్రాల ఎంపిక సీనియర్ నాయకులదే కె ఎల్ ఆర్ సర్పంచ్ అభ్యర్థుల విజయమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం, కందుకూరు మండలాల్లో హస్తందే హవా సర్పంచ్ అభ్యర్థుల రిజర్వేషన్లు ప్రభుత్వం ఖరారు చేసిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు. అందువల్ల రిజర్వేషన్ల ప్రకారం సర్పంచులుగా పోటీలో నిలబడే కాంగ్రెస్ నాయకులు తమ పేర్లను పార్టీ కార్యాలయం, మండల, గ్రామ సీనియర్ లీడర్లకు అందజేయాలని కేఎల్ఆర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికను ఆయా గ్రామ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ లీడర్లు ఎంపిక, విజయం బాధ్యత తీసుకోవాలని లక్ష్మారెడ్డి, సూచించారు.ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, మహిళలకు, బీసీలకు రాజ్యాంగ బద్ధంగా 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని కె ఎల్ ఆర్ , గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇంటింటి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి అభ్యర్థుల విజయం కోసం ప్రతీ కార్యకర్త, నాయకుడు పని చేయాలని సూచించారు. గ్రామ, వార్డుల రిజర్వేషన్లు పూర్తి అయినందున్న స్థానిక నాయకత్వం


గెలుపు గుర్రాలను ఎంపిక చేయాలని మరోసారి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,స్పష్టం చేశారు.

# రాష్ట్రస్థాయిలో విద్యార్థులు బంగారు పథకాలు గెలుపొందడం జిల్లాకే గర్వకారణం






### విద్యార్థులను అభినందించిన సీఐ సంజయ్ కుమార్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ పెద్దపెల్లి జిల్లాలో కరాటే కుంపు2025 ఛాంపియన్ లో రాష్ట్రస్థాయిలో స్థానిక సాయి విద్యాలయం ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించడం జిల్లాకే గర్వకారణం అని రెబ్బెన సిఐ సంజయ్ కుమార్ అన్నారు రెబ్బెనలోని విద్యార్థులకు సోమవారం మెడల్స్ సర్టిఫికెట్స్ ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడారు విద్యార్థులు విద్యార్థి దశ నుండి విద్యతో పాటు క్రీడలలో క్రీడలలో పాల్గొనాలని క్రీడలు మానసిక శారీరక దారు డ్యాం తో పాటు ఆరోగ్యాన్ని కాపాడుతాయని భవిష్యత్తులో క్రీడలు ఉద్యోగ భద్రతలో ఎంతో తోడ్పాటు పడతాయని ఆయన అన్నారు ఈ క్రీడలు రాష్ట్రస్థాయిలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని దీంతో స్నేహభావం పెరుగుతుందని అన్నారు అవిన సాగరిక శ్రావ్య ఈశ్వర్ విష్ణు వర్ధన్ శ్రీరామ్ కుంగ్ ఫు కరాటే కటాసులో లో గోల్డ్ మెడల్ సాధించారు అదేవిధంగా భువన్ సాయి సిల్వర్ మెడలు సాధించగా బి గాయత్రి మైథిలి లో బ్రాంజ్ మెడలు సాధించారు కరాటే లో విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్ కరాటే మాస్టర్ హర్షిత వర్మ ఉపాధ్యాయులు మంజు లిల్లీ శ్రీనివాస్ రాజేశం నర్మదా మేఘన నవ్య విద్యార్థులు ఉన్నారు

# మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



### జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి చేతుల మీదుగా

### డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ

**అక్షర విజేత, తాండూరు :** మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి ఉన్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం మంతటి, రెడ్డి ఘనపూర్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి డ్వాక్రా మహిళలకు చీరలు పంపించేశారు,జీవన్గి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏవో ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు డ్వాక్రా గ్రూపులో ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రుణ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తుందని అన్నారు. జీవన్గి మాజీ సర్పంచ్ రాములు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేసినవి వాటిని వాడలేకపోయారు కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపించేసినటువంటి చేనేత చీరలు మంచిగున్నాయని మహిళలు సంతోష వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చీరలు అందుకున్న డ్వాక్రా మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురేష్ మాజీ సర్పంచ్ రాములు, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, అనంతప్ప, సీసీ సేవ్య నాయక్,ఏవో నర్సింలు, లక్ష్మయ్య,అబ్దుల్ సత్తార్,జగయ్య,డ్వాక్రా మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# నూతన డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి కి అభినందనలు. ఓ సిటీ



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** నూతనంగా డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి నియమితులయ్యారు.ఓ సిటీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.అలాగే ఓ సిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల మీద ముఖ్యంగా స్విమ్మింగ్ పూల్ నిర్మాణం స్టేడియాన్ని ఓసిటీ అసోసియేషన్ స్వాధీనపరచుకునే అంశం మీద కూలంకుషంగా చర్చించడం జరిగింది ఓ సిటీలో జరగబోయే అన్ని అభివృద్ధి పనులకు తోడ్పడుదామని కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఓసిటి ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సొల్లేటి శ్రీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు గయి సంజీవరావు కుకట్ల సత్యనారాయణ గణపతి రిషి రవికుమార్ లక్ష్మీ నరసయ్య వేణు కుమార్ రాంప్రసాద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

### మందుముల పరమేశ్వర్‌రెడ్డి..





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం లోని సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరయ్య ?60 వేలు మహేశ్వరరావు ?60 వేలుకృష్ణ ?60 వేలు రాజేష్. ?21 వేలుగిరి రాధా ?60 వేలుచొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి , లింగంపల్లి రామకృష్ణ,ఆగం రెడ్డి , కొంపల్లి బాలరాజ్, జే విజయ్ కుమార్, కంది శ్రావణ్ రెడ్డి,విట్టల్ నాయక్,శ్రీహరి,బాబూరావు,నామ్ రాజిరెడ్డి, రాజన్న, అమర్, మహేందర్ ముదిరాజ్,సురేష్ ,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నాపై అనవసర విషయాలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం బాధాకరం

### భావోద్వేగంతో మాట్లాడిన ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తాను అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రిలో చేరితే బీఆర్ఎస్ సోషల్ మీడియా,మాజీ ముఖ్యమంత్రి కొడుకు కేటిఆర్ సోషల్ మీడియా గ్రూప్ వాళ్ళు తనను సచ్చిపో, చచ్చిపోతే బాగుండు అని పోస్టులు పెట్టడం దుర్మార్గపు చర్య అని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి భావోద్వేగం వ్యక్తం చేశారు.సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని,అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు గుండె ఆపరేషన్ అయ్యి ఆసుపత్రిలో ఉంటే,బీఆర్ ఎస్ వారు మాత్రం తన చావును కోరుకున్నారని అన్నారు.ఎవరైనా సోషల్ మీడియాలో నువ్ చావు అని పోస్టులు పెడతారా? అని ప్రశ్నించారు.ఇంత చిల్లర రాజకీయాలు అవసరమా అని ఎంపీ కొండా అన్నారు.తనకు అన్ని పార్టీలో మిత్రులు ఉన్నారని,ఎంతో మంది తనను త్వరగా కోలుకోవాలని వాట్సఅప్,ఎస్ ఎం ఎస్ లు,ఫోన్ లు సైతం చేశారని అన్నారు.అందరి ప్రేమ అభిమానం వల్లే తాను త్వరగా కొ కోలుకున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.

# జోడేఘాట్ లోని ఆదివాసి గిరిజన నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన నితిక పంత్ ఐపిఎస్ సోమవారం రోజు జోడేఘాట్ లోని ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు ముందుగా ఎస్పీ ఎఎస్పీ లకు ఆదివాసీ పెద్దలు పూల మొక్కలు అందించి తలపాగా చుట్టి ఘన స్వాగతం పలికారు ఆదివాసి నాయకులు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు ఆతర్వాత కొమురం భీమ్ మ్యూజియాన్ని సందర్శించి గిరిజన ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు అత్యంత మారుమూల గిరిజన ప్రజలకు కూడా పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తామని అక్కడి పటేల్స్ ప్రజలతో తో అన్నారు అనంతరం ఆదివాసీ పెద్దలు ఎస్పీ గారిని సన్మానించారు ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ ఏ.ఎస్.పి చిత్తరంజన్ ఐపిఎస్ వాంకిడి సీఐ సత్యనారాయణ కేరమేరి ఎస్.ఐ మధుకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మహిళల పక్షపాతి రేవంత్ రెడ్డి ప్రభుత్వం





**అక్షర విజేత నర్సింహులపేట :** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విఫ్ డాక్టర్, రాంచంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రత్యేకతెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్ల నిధులు నియమాకాలు రాష్ట్రంలోని యువకులకు చెందుతాయని, రాష్ట్రంలోని యువత, మరియు యూనివర్సిటీలలో చదివేటువంటి యువత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1200 మంది కి పైగా యువకులు ప్రాణ త్యాగాలు చేసుకుంటే అమ్మ మనసు తెలిసిన శ్రీమతి సోనియా గాంధీ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును చేశారని, వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని, కల్వకుంట్ల కుటుంబం, ధనిక రాష్ట్రాన్ని, అప్పుల రాష్ట్రంగా మిగిల్చి, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, ధ్వజమెత్తారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, రాష్ట్రఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుతున్నామని, ఇందిరమ్మ ప్రజా పాలన వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం వలన ఒక్కొక్క మహిళకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున అదావుతుందని, రాష్ట్రంలోని డ్వాక్రా గ్రూప్ మహిళలకు వడ్డీ లేని ఋణాలు, నర్సింహులపేట మండలానికి 2 కోట్ల 40 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్రంలోని ప్రతి మహిళలు గ్రూపు సభ్యులుగా ఉండాలని, 15 సంవత్సరాల అమ్మాయి నుండి 65 సంవత్సరాల ప్రతి అమ్మ కూడా గ్రూపులలో ఉండాలని వెసలు బాటు కల్పించడం జరిగిందని, కుటుంబం బాగుపడాలంటే మహిళలకే బాధ్యత అప్పజెప్పితే కుటుంబం బాగుపడుతుందనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుపైనే మంజూరు చేయడం జరిగిందని నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు అయితే ఒక్కొక్క గ్రామానికి 30 నుండి 50 ఇండ్లు ఇవ్వడం జరిగిందని ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిపై మరియు బిల్లుల చెల్లింపు పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, మహిళలకే ఐకెపి సెంటర్ నిర్వహణ, స్కూల్ యూనిఫార్మ్ కుట్టుట, రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్రాజెక్టులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ మహిళలకు అప్పజెప్పడం, మహిళా గ్రూపులకు వచ్చే లాభాలను మహిళలకే పంచాలనే మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతిగా మారి అనే ఒక మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు అని తెలిపారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, డి.ఆర్. డి.ఓ మధుసూదన్ రాజు, వ్యవసాయ మండల శాఖ అధికారి జి. వినయ్ కుమార్, ఇందిరా క్రాంతి ఏ.పీ.వో, రాములు నాయక్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కడుదుల జ్యోతి, సీ.సీ.లు, సి.ఏలు వివిధ గ్రామాల మహిళ గ్రూపు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, బొబ్బ సోమిరెడ్డి, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మేన్ వేముల విజయపాల్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, మహబూబ్ ఖాన్, సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, చిర్ర సతీష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దర్శు నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ,నేలకుర్తి అశోక్ రెడ్డి, గౌని యాదగిరి,కాస యాకయ్య, వివిధ మహిళా గ్రూపుల సభ్యులు పాల్గొన్నారు.

# కృష్ణ మండల ఎస్సి లకు అన్యాయం....

### గ్రామపంచాయతి ఎన్నికలో పాత రిజర్వేషన్ అమలు చేయాలి...

### జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేసిన కృష్ణ మండల ఎస్సీ నాయకులు

**అక్షర విజేత కృష్ణ :** తెలంగాణ ప్రభుత్వం 2025 గ్రామపంచాయతీ యెక్క స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేయడానికి రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. ఇట్టి ఎలక్షన్ కమిషనర్ మరియు ప్రభుత్వం 2019 ఎన్నికలు పాత పద్ధతి ప్రకారం రిజర్వేషన్ అమలు చేసి 2025 గ్రామపంచాయతీ స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తామని గెజిట్ విడుదల చేసింది. కృష్ణ మండలంలోని 13 గ్రామపంచాయతీలకు గాను ఇట్టి రిజర్వేషన్ ప్రకారం 2019 సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కృష్ణ మండలానికి 2 స్థానాలను ఎస్సీలకు కేటాయించి జరిగింది. ప్రస్తుత 2025 స్థానిక సంస్థల ఎన్నికల్లో 13 గ్రామ పంచాయతీలకు గాను ఎస్సీలకు 1 స్థానాని మాత్రమే కేటాయించి మిగత 12 స్థానాలను మిగతా కులాలకు కేటాయించడం జరిగింది. పక్కన ఉన్న మాగనూర్ మండలంలోని 2019 స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో 3 స్థానాలను కేటాయించారు. ప్రస్తుత 2025 స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా 3స్థానాలను కేటాయించడం జరిగింది.కానీ కృష్ణ మండలంలో ఉన్న ఎస్సీలకు 2 స్థానాలను తీసేసి 1 స్థానాన్ని కేటాయించి అన్యాయం చేశారని కృష్ణ మండల ఎస్సీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మండలంలోని మొదటి స్థానంలో ఉన్న బీసీలకు 6 స్థానాలు కేటాయిస్తే రెండవ స్థానంలో ఉన్న ఎస్సీలకు 3 స్థానాలు కేటాయించాలని అన్నారు. ఆలా కాకుండా అధికారులు ఉన్న 2 స్థానాలను తీసివేసి 1 స్థానాన్ని కేటాయించి ఎస్సీలకు తీరని నష్టం చేశారన్నారు. అధికారులు స్పందించి 2019 ఎన్నికల్లో అమలు చేసిన రిజర్వేషన్ను ఈ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా అమలు చేయాలని చేయని యెడల ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళనలు,ధర్నా లు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ లింగప్ప, పల్లె సురేష్, ఎంపీటీసీ నాగప్ప,కర్కు బస్వారాజ్,ఉషేనప్ప, డీలర్ శ్రీను, గిర్నీ శివప్ప, హనుమంతు,తేజ,చందు పాల్గొన్నారు.

# మురుగు నీటి శుద్ధి కేంద్రానికి శంకుస్థాపన చేసిన సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో 12 ఎం ఎల్ డి సామర్థ్యం, ?25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న "స్టఫ్" మురుగునీటి శుద్ధి కేంద్రానికి శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ , మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ మహానగరంలో మురుగునీటి శుద్ధి, నివారణ కొరకు మొదలుపెట్టినవే "స్టఫ్ ఎస్ఎన్డిపి కార్యక్రమాలని. స్టఫ్" ఉపయోగాలు, మురుగునీటిలో ఉండే బాక్టీరియా, వైరస్‌లు, హానికరమైన పదార్థాలను తొలగించడం.మూసి ప్రక్షాళన కంటే ముందే మూసిలో కలుస్తున్న మురుగు, వ్యర్థల నీటిని శుద్ధి చెయ్యడం. చెరువులు, కుంటలు చేరక ముందే మురుగుని శుద్ధి చెయ్యడం లాంటివి. ఎస్ఎన్డిపి ఉపయోగాలు వరద నివారణ, భారీ వర్షాల సమయంలో నగరంలో వరదలు రాకుండా, నాలాలను వెడల్పు చేసి నీరు సజావుగా ప్రవహించేలా చేయడమని. తుక్కుగుడా మున్సిపల్ కేంద్రంలోని పరిసర ప్రాంతాల ఇళ్లు, అపార్ట్మెంట్లు, పరిశ్రమల నుంచి మురుగు ప్రవహించి రావిరాల పెద్ద చెరువులో కలుస్తున్న మురికి నీటిని "చెరువుకు చేరక ముందే" శుద్ధి చేయడానికి చేపట్టిన కార్యక్రమం "స్టఫ్" మురుగునీటి శుద్ధి కేంద్రం అన్నారు. చెరువులు కుంటలు కబ్జాలకు గురి కాకుండా ఉండాలంటే ఇరిగేషన్ అధికారులు ఫ్టల్ హద్దులు ఫిక్స్ చేసి స్టోన్స్ పెట్టాలని అన్నారు. ఫ్టల్" ఫిక్స్ చేయకపోవడం వల్ల విల్లాస్ కట్టడం, వెంచర్లు వేయడం జరుగుతుందని వీలైనంత త్వరగా హద్దులు ఫిక్స్ చేయాలన్న ఎమ్మెల్యే,ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి గారు, హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులు సీజీఎం సుజాత,డీజీఎం రాజ్‌కుమార్ , మేనేజర్ భానుచందర్ , అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ నూతన డీఎస్పీగా ఎం.వి. శ్రీనివాసరావు

**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ నూతన డీఎస్పీగా ఎం.వి. శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు, రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మల్కాజ్ గిరి ట్రాఫిక్ ఏసీపీగా విధులు నిర్వహిస్తూ ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు పౌరులు శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించాలని ఆయన కోరారు ఇక్కడి నుంచి ఏఎస్పీ మౌనిక అదిలాబాద్ కు బదిలీ అయ్యారు

# అమ్మగార్లు.. అయ్యగార్లు

**రమాయణం**

మొదట్లో మా ఇంట్లో వంటకు అయ్యగారు ఉండేవారు. అయితే, మేము మిడిల్ స్కూల్‌కు వచ్చేసరికి అమ్మే వంట చేసేది. ఏరోజూ ఏడెనిమిది మందికి తక్కువ కాకుండా తను వండాల్సి ఉండేది. అయినా.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వంటల కోసం అయ్యగార్లు, అమ్మగార్లూ వచ్చేవారు. 'ఆడ ఇక మా నాన్న తన అమ్మమ్మకూ, తాతయ్యకూ దత్తపుత్రుడు కనుక వాళ్లిద్దరికీ తద్దినాలు పెట్టేవాడు. అది చాలా ఖర్చు, శ్రమతో కూడిందైనా, నాన్న తన ఎనభై మూడో ఏట చనిపోయేదాకా.. సుమారు తన పద్నాలుగో ఏట నుంచీ.. అంటే డబ్బు ఏళ్లపాటు ఎంతో శ్రద్ధగా ఆబ్దికాలు పెట్టేవాడు. "ఎందుకు నానా ఈ తద్దినం పెట్టడం?!" అని ఓసారి అడిగాను. దానికి నాన్న ఎంతో ఓపిగ్గా.. "మనం రోజూ అన్నం తింటం గద! మరి పై లోకానికి పోయినోళ్లకు ఎవరు పెడతరు?! మనకు ఒక సంవత్సరం అయితె వాండ్లకు ఒకరోజు అన్నట్టు. అందుకోసం వాండ్లకు ఏడాదికొక్కసారి పిండాలు పెట్టాలె. దాన్ని కాకులకో, పక్షులకో పెడుతం. వాండ్లు పక్షుల రూపంల ఒచ్చి తినిపోతరని, అట్ల వాండ్ల దీవెనలు ఉంటయని పెద్దవాండ్ల నమ్మకం!" అని చెప్పాడు. అట్లాగే ఇంకోమాట కూడా చెప్పాడు.. "పెద్దవాండ్ల విశ్వాసం కోసం అది చెయ్యాలె. ఆ పేరుతోటి ఆరోజు ఒక పదిమంది ఆకలితోటి ఉన్నవాండ్లకు భోజనం పెడితే బాగుంటదని నాకనిపిస్తది".. ఆ మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. వారం ముందే ఓ జీతగాడిని వెంటపెట్టుకుని వెళ్లి కిరాణా సామాను తెచ్చేవాడు నాన్న. అప్పుడే కాదు.. నాన్న ఎప్పుడు ఇంట్లోకి సామాను తెచ్చినా నాకూ, అక్కకూ చెరో బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చేవాడు. మేము వాటికోసమే ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవాళ్లం. అదే మాకు చాలా గొప్ప ఔట్ సైడ్ ఫుడ్. అదికూడా తరచుగా ఉండేది కాదు. ఏదైనా ఇంట్లో చేసింది తినడమే! తద్దినం రోజు ఏడింటికల్లా మా పక్కఊరు చాగల్లు నుంచి సింహయ్యగారు, ఆయన కొడుకు కేశవయ్యగారు వచ్చేవారు. ఆరోజు వీలైనంత వరకూ నేను బడి ఎగ్గొట్టడం తప్పనిసరి అని వేరే చెప్పక్కర్లేదుగా! వాళ్లు వస్తూనే మడిపంచెలు కట్టుకుని వంటింట్లో దూరేవారు. అమ్మకు ఒక్క వంట తప్పేది కానీ, మిగతా అన్ని పనులూ పెరిగేవి. ఓ పది రకాల వంటకాల కోసం బోలెడు కూరగాయలు కోసి, మిగతా వంట సామానంతా సిద్ధం చేసి ఉంచేది. వాళ్లు పిలిస్తే చాలు.. "ఏం గావాలె అయ్యగారూ!" అంటూ సిద్ధంగా ఉండేది. దగ్గరి మూడు కుటుంబాల బంధువులు భోజనాలకు వచ్చేవారు. ఇంకా పదిమంది దాకా పనివాళ్లకు, ఆరోజున ఎందరొస్తే అందరు బిచ్చగాళ్లకు భోజనాలు పెట్టడం అమ్మవంతే అయ్యేది. మేము కాస్త పెద్దయిం తరువాత వడ్డనలు చేసేవాళ్లం. అప్పుడు గ్రైండర్లు, మిక్సర్లు లేవు గనుక.. అయ్యగార్లు పెద్దరోటి ముందు కూచుని పప్పు రుబ్బేవారు. వాళ్లు చేసే గారెలు భలే రుచిగా ఉండేవి. మమ్మల్ని వంట చేసేటప్పుడు ఆ దరిదాపులక్కూడా రానిచ్చేవారు కాదు. మాకేమో మగవాళ్లు ఎలా వండుతారో చూద్దామని కుతూహలం. "ఇటు దిక్కు రావొద్దు.. మడి!" అనేవారు. ఇంకొక బ్యాచ్ బ్రాహ్మలు వచ్చి ఏవో మంత్రాలు చదివి నాన్నచేత తద్దినం పెట్టించేవారు. తరువాత అందరం వరుసగా కింద చిన్న చాపల మీద కూచొని.. ముందు విస్తర్లు పరుచుకుని ఉంటే, వాళ్లే వడ్డన చేసేవారు. సింహయ్య గారు అప్పటికే చాలా పెద్దాయన. ఆయనకు వంగడం వచ్చేది కాదు. అన్నిటినీ నిలబడే అంతెత్తునుంచి తపుక్కున విస్తట్లో వేసేవాడు. అయినా మేము భయంతో ఏమీ అనేవాళ్లం కాదు. ఆ తరువాత చాలా ఏళ్లపాటు కేశవయ్యగారు కూడా వచ్చేవాడు. నాన్న చనిపోయాక ఇక మా పుట్టింట్లో తద్దినాలు పెట్టడం ఆగిపోయింది. కొన్నాళ్లకు కేశవయ్యగారు మంచాన పడ్డాడని తెలిసి వెళ్లి చూసొచ్చాను. ఆయన పోయినా ఇప్పటికీ ఆ కుటుంబంతో టచ్‌లోనే ఉన్నాం. మా చిన్నప్పుడు



కూనూరు నుంచి లక్ష్మయ్యగారు, వాళ్లన్నయ్య మత్స్యయ్యగారు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. "గీ మత్స్యయ్య ఏం పేరు? గీయిన మనిషే గద.. చేప పేరు పెట్టుకున్నడేంది?!" అని అమ్మను అడిగాను. "నీకు కోతి మాటలు బాగ ఎక్కువయినయ్! శ్రీ మహావిష్ణువు దశావతారాలల్ల మొదటిది ఏంది?!" అన్నది అమ్మ. నాకు ఠక్కున గుర్తొచ్చింది. "తిరుపతి, యాదగిరి, సింహాచలం.. అని దేవుని గుళ్లుండే ఊరి పేర్లు పెట్టుకున్నట్టే.. మత్స్యగిరి, వరాహగిరి, కూర్మనాథం అని కూడా పెట్టుకుంటరు" అన్నది అమ్మ. అప్పుడర్థమైంది. ఇంతకూ ఈ మత్స్యయ్యగారి గురించి చెప్పొచ్చేదేంటంటే.. ఈయన ఎప్పుడూ మా అక్కాచెల్లెళ్లిద్దరి మధ్యలో ఏదోఒక గొడవో, పోటీనో పెట్టి తమాషా చూద్దామనుకునేవాడు. మేమేం తక్కువా?! ఆదర్శ అక్కాచెల్లెళ్లం మరి! మాకు పెద్దగా కొట్లాటలే వచ్చేవి కావు. ఆయన మా పుట్టినరోజులు గుర్తు పెట్టుకుని ఒకరోజు ముందుగానే వచ్చేవాడు. పుట్టినరోజంటే పెద్దగా కేక్ కట్‌చేయడం, స్నేహితుల్ని పిలవడం, సెలెబ్రేట్ చేయడం లాంటివి మాకు తెలియదు. ఆరోజు తలంటు పోసుకోవడం, ఉన్నంతలో కొత్త బట్టలు వేసుకోవడం చేసేవాళ్లం. అమ్మ ఏదైనా స్వీట్ చేసేది. ఈ మత్స్యయ్యగారు రాగానే.. "పోయినేడు మీ చెల్లె పుట్టినరోజుకు లడ్డూలు చేయించింది అమ్మ. మరి నీ పుట్టిన్రోజుకు ఏం చెయ్యాలె చెప్పు?! మీ అమ్మను అడుగు" అంటూ అక్కను రెచ్చగొట్టేవాడు. ఇక అక్క లడ్డూలు చేయించమని అమ్మ వెంటపడేది. ఆ తరువాత వచ్చే నా పుట్టినరోజు కూడా అంతే! "మీ అక్క పుట్టినరోజుకు లడ్డూలు చేసిన్రు. నీకు గూడ గవ్వే అయితె ఏం బావుంటది?! మంచిగ మైసూర్ పాక్ చేయించుకో.. అమ్మ తోటి చెప్పుపో!" అనేవాడు. "ఏం జెయ్యాల్నో అమ్మకు తెల్సు" అనేదాన్ని నేను. ఈయన కథ ఇలా ఉంటే.. అప్పుడప్పుడూ మా ఇంటికి కూనూరు నుంచి అండమ్మగారూ, లక్ష్మయ్యగారూ వచ్చేవారు. వాళ్ల ముచ్చట్ల గురించి వచ్చేవారం చెప్పుకొందాం!

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఆబ్కారీ కార్యాలయాన్నిప్రారంభించిన ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి

### మద్యం కల్తీ, గంజాయి, డ్రగ్స్ పై ప్రభుత్వం ఉక్కు పాదం..



**అక్షర విజేత,ఘట్కేసర్ నారపల్లి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మండలం పోచారం మున్సిపల్, నారపల్లి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ, నారపల్లిలోనీ ఆబ్కారి కార్యాలయంలో కాప్రా కి సంబంధించిన ఆబ్కారి కార్యాలయాలను సోమవారం డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు 14 అధికారి కార్యాలయాలను ప్రారంభించారు. ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 9 ఆబ్కారి కార్యలయాలను ప్రారంభించామని వారు తెలిపారు. మద్యం కల్తీ, గంజాయి డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపడంలో అబ్కారీ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కొత్తగా ఏర్పడబోయే మద్యం దుకాణాలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో, బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మాజీ చైర్పర్సన్ మల్లి పావని, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం శుద్ధి పేరుతో మోసం ఆభరణాలతో పరారైన దుండగులు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పట్టపగలే దొంగలు రెచ్చిపోతున్నారు ఓ ఇంట్లో బంగారం శుద్ధి చేస్తామని చెప్పి ఓ మహిళ మెడలోని గొలుసు చెవి కమ్మలను దుండగులు దొంగిలించిన సంఘటన కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ బంక్ ఏరియాలో చోటు చేసుకుంది బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం కాగజ్ నగర్ లోని పెట్రోల్ బంక్ ఏరియాలోని సంధ్య శ్రీవాత్సవ్ ఇంట్లో బంగారం వెండి ఆభరణాలు శుద్ధి చేయిస్తామంటూ ఇంటికి వచ్చిన ఇద్దరు దుండగులు రాగి చెప్పుతో వెండి వస్తువులను ముందుగా శుద్ధి చేశారు తర్వాత మహిళ మెడలో ఉన్న గొలుసు చెవి కమ్మలు ఇస్తే శుద్ధి చేస్తామని చెప్పారు ముందుగా ఓ డబ్బాలో వేడి నీళ్లు పోసిన తర్వాత ఓ కెమికల్ కూడా వేసి అందులో తన గొలుసు చెవి కమ్మలు వేశారు అయితే వాటిని 10 నిమిషాల తర్వాత తీసి చూడాలని చెప్పి వెళ్లిపోయారు ఇక పది నిమిషాల తర్వాత డబ్బాలో చూస్తే రెండున్నర తులాల బంగారాన్ని దొంగిలించినట్లు గుర్తించిన బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు

# దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం

### ఎంపీ కొండా విశ్వేశ్వర్

### మంబాపూర్ లో 30 అడుగుల బీజేపీ జెండా ఆవిష్కరణ





**అక్షర విజేత, తాండూరు :** దేశాభివృద్ధి ఒక్కటే లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని, కేంద్రంతో ప్రతిపక్షాలు, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 30 అడుగుల భారీ బీజేపీ జెండాను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు ఉండాలని, అభివృద్ధి విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు చేతులు కలపాలని పిలుపునిచ్చారు. అప్పుడే రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభివృద్ధి కోసం పంపిస్తున్న వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్లిస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పేర్లు మార్చి, ఆ నిధులను తామే ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నాయని విమర్శించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కార్యక్రమంలో ముందుగా 30 అడుగుల ఎత్తైన బీజేపీ జెండాను కార్యకర్తల జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై నినాదాల మధ్య ఎంపీ ఆవిష్కరించారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేశ్వరంలో మహిళ శక్తి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన డి ఆర్ డి ఓ శ్రీలత

### మహిళా అభివృద్ధి కాంగ్రెస్ అభివృద్ధి 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేసిన ఎంపీడీవో శైలజ రెడ్డి

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ , వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలంలో ఉన్న మొత్తం సంఘాలకు ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ చేసిన ఎంపీడీవో శైలజ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న, , ఫాక్స్ చైర్మన్ పాండు యాదవ్ తాసిల్దార్ చిన్న అప్పుల నాయుడు, ఎంపీడీవో శైలజ రెడ్డి . డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ యాదయ్య, రేణుక, సతీష్, సీసీలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు , ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# జస్ట్ కలబందేగా అనుకునేరు.. ఇది వేసవిలో ఓ వరం లాంటిది.. అమేజింగ్ బెనిఫిట్స్..



